RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం 02 అక్టోబర్ 2024

Digital Edition

# కేటీఆర్ కు నిరసన సెగ

మన సాక్షి గొంతుక డెస్క్



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఇవాళ నిరసన సెగ తగిలింది. ముషీరాబాద్ వద్ద ఆయనను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నాయి. గోబ్యాక్ కేటీఆర్ అంటూ నినాదాలు చేశాయి. మూసీ నది పరివాహకప్రాంత నివాసితులకు భరోసా కల్పించేందుకు ఆయన వెళ్తుండగా ముషీరాబాద్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది.మూసీ నది రివర్ బెడ్ పరిధిలో ఉన్న నివాసాల కూల్చివేతలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. ఖాళీ చేసిన ఇళ్లను అధికారులు కూల్చి వేస్తున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతాల్లో భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. కూల్చివేతలను పరిశీలించేందుకు, బాధితులకు భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ చాదర్ ఘాట్ కు బయల్దేరారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు ముషీరాబాద్ వద్ద కేటీఆర్ కాన్వాయ్ ను అడ్డుకున్నాయి. కొందరు. కేటీఆర్ ప్రయాణిస్తున్న వాహనంపైకి కూడా ఎక్కారున మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో ట్రోలిం? కు బాధ్యత వహిస్తూ కేటీఆర్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు. కేటీఆర్ కాన్వాయ్ ను ముందుకు పంపించారు.

# బీఆర్ఎస్ కు కోమటిరెడ్డి సవాల్..

మన సాక్షి గొంతుక డెస్క్



మూసీపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లామా?తెలంగాణలో ప్రతిపక్షాలకు మానవత్వం లేదన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. మూసీ నది విషయంలో ప్రజలను ఎందుకు రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. తెలంగాణను పది సంవత్సరాలు పాలించి బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఘాగు విమర్శలు చేశారు.మంత్రి కోమటిరెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీలో పారేది విషపు నీరు. తెలంగాణ వచ్చాక మూసీ స్థితి మారుతుందని అనుకున్నాం. మూసీ కోసం కేటీఆర్ వెయ్యి కోట్లు అప్పు తెచ్చారు. మూసీ డెవలప్మెంట్ బోర్డు అన్నావ్ కదా ఏమైంది?. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వాళ్లు మూసీ పక్కన ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. లక్షల కోట్లు సంపాదించుకున్నావు కాదా.. పేదలపై కొంచెం కూడా జాలి లేదా?. మూసీ ప్రక్షాళన చేస్తే కమీషన్ రాదని మొదలు పెట్టలేదా?. మూసీని ప్యూరిఫైర్ రివర్గా మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది.

ప్రతిపక్షాలకు కనీసం మానవత్వం లేదు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి మూసీ ప్రక్షాళనపై మాట్లాడాలి. కేసీఆర్, కేటీఆర్ నాయకులు కాదు. కాళేశ్వరం ఒక తుగ్లక్ పని. మల్లన్న సాగర్ నిర్వాసితులను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిందో చూశాం. మూసీ పరిస్థితి ఎలా ఉందో కేసీఆర్ దగ్గర ఓఎసీగా పనిచేసిన ప్రియాంక వర్గీస్ను అడగండి. మల్లన్న సాగర్ నిర్వాసితులను పోలీసులతో ఎందుకు కొట్టించారు?.మూసీ బాధితుడిగా మాట్లాడుతున్నాను. మమ్మల్ని చావామంటారా?. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ వాళ్లు గోదావరి జలాలతో సంతోషంగా ఉండాలి. మేము మాత్రం నల్గొండ మూసీ మురికితో చావాలా?. మూసీ నీళ్లను అమెరికా తీసుకెళ్లి టెస్ట్ చేయించండి. నల్గొండ వచ్చినా, వయా నల్గొండ వెళ్ళినా అక్కడి ప్రజలు ప్రతిపక్ష నేతలకు బుద్ధి చెప్తారు. జిల్లా పరిషత్ బడుల్లో చదివిన మాకే ఇంత తెలివి ఉంది. అమెరికాలో చదువుకున్న అని చెప్పుకుంటున్న నీకు తెలివి ఏమైంది?. నల్గొండలో మీ బంధువులు లేరా?. నల్గొండపై ఎందుకు కక్ష కట్టారు?.

బీఆర్ఎస్ నేతలకు సవాల్ చేస్తున్నా.. మూసీపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లామా?. బస్సు పెడతాను, నేను మీతో పాటే వస్తాను. ప్రజలు ఏం చేస్తారో మీరే చూడండి. నేను 25ఏళ్ల కింద మూసీ నది కోసం దీక్ష చేశాను. జయశంకర్ అప్పుడు నాకు మద్దతు తెలిపారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు రెచ్చగొడుతున్నారు' అంటూ కామెంట్స్ చేశారు.

# కాలినడకన తిరుమలకు పవన్

మన సాక్షి గొంతుక డెస్క్



ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తిరుమలకు బయల్దేరారు. అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసిన అనంతరం కాలినడకన తిరుమలకు పయనమయ్యారు. పవన్ రాకతో కూటమి నేతలు, జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దీంతో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం పవన్ కల్యాణ్.. శ్రీవారిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్ష విరమిస్తారు. అనంతరం అన్న ప్రసాద కేంద్రాన్ని పరిశీలించనున్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడో ఒక చోట ఆలయాల అపవిత్రతకు పరిస్థితులు దారి తీశాయి. తమ కూటమి ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకుంటుంది. ఖచ్చితంగా అటువంటి చర్యలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుపతి లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారనే దానిపై ప్రాథమిక ఆధారాలు లేకుండా సీఎం చంద్రబాబు నేరుగా ఎలా ప్రకటన చేస్తారంటూ సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అలాగే దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. దీనిపై స్పందించిన పవన్ . కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు చెప్పలేదన్నారు. న్యాయస్థానం ముందున్న సమాచారం ఆధారంగా ఆ వ్యాఖ్యలు చేసిందని తాను భావిస్తున్నట్లు తెలిపారు.కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చెప్పలేదు కానీ.. తేదీ విషయంలో మాత్రమే కాస్త కన్ఫ్యూజన్ ఉందన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఉల్లంఘనలు ఆలయాల విషయంలో చాలా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వాటిపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి అన్ని చర్యలు తీసుకుంటుందని, అలాగే దాదాపు 219 ఆలయాలను అపవిత్రం చేసినట్లు తెలిపారు. కాగా తాను దీక్ష చేపట్టడంపై పవన్ స్పందిస్తూ.. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ముందుకు తీసుకువెళ్లాలనే దీక్ష చేపట్టారన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అవసరం ఇప్పుడు చాలా ఉందని, ఆ బోర్డు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని తాను కోరుకుంటున్నానన్నారు. ఆలయాల పరిరక్షణకై ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. తాను ఈ దీక్షను పూర్తి చేసిన తర్వాత, డిక్లరేషన్ చేస్తామని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

# నో డీజే, నో సౌండ్

మన సాక్షి గొంతుక డెస్క్



హైదరాబాద్ నగరంలో నేటి నుంచి డీజే,క్రాకర్స్ ఉపయోగించడంపై నిషేధం విధిస్తున్నట్టు నగర కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. శబ్ద కాలుష్యాన్ని కారణంగానే డీజేలకు అనుమతులను సవరిస్తున్నట్టు సీపీ చెప్పారు. 100కు ఫిర్యాదులు రావటంతో నగరంలోని రాజకీయ పార్టీప్రతినిధులు, అన్ని మత పెద్దలతో చర్చలు జరిపాము. ఈక్రమంలోనే డీజేలు, క్రాకర్స్ని నిషేధం విధించడం జరిగింది. నేటినుండి హైదరాబాద్లో డీజేలు, క్రాకర్స్ని నిషేధం విధింపుఉంటుంది. మతపరమైన ర్యాలీలలో ఎలాంటి డీజేలనుఉపయోగించకూడదు. మైకులు, సౌండ్ సిస్టంను మాత్రం పరిమితస్థాయిలో అనుమతిస్తాము. సౌండసిస్టం పెట్టడానికి కూడా పోలీస్క్లియరెన్స్ తప్పనిసరి తీసుకోవాల్సిందే. నాలుగు జోన్లలో సౌండ్సిస్టం పెట్టడానికి డెసిబుల్స్ను నిర్దేశించాము.జనావాసాల ప్రాంతంలో ఉదయం 55 డెసిబుల్స్కు మించి సౌండ్ సిస్టంలో వాడరాదు. రాత్రి వేళలో 45 డెసిబుల్స్కు మించి సౌండ్ సిస్టమ్స్ను ఉపయోగించరాదు. మతపరమైన ర్యాలీలలో బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధం ఉంటుంది. డీజే, సౌండ్ మిక్సర్, హై సౌండ్ పరికరాలపై నిషేధాజ్ఞలు కొనసాగుతాయి. రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజామున ఆరు గంటల వరకు నిషేధం ఉంటుంది. అనుమతి ఉన్న ప్రాంతాల్లో తక్కువ శబ్దంతో మాత్రమే ఉపయోగించుకోవాలి. ఆసుపత్రులు, స్కూల్స్, కాలేజీలు, కోర్టు ప్రాంగణాలకు 100 మీటర్ల దూరం వరకు నిషేధాజ్ఞలు ఉన్నాంనిబంధనలు ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరాల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది. పదే పదే నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రతిరోజు 5000 రూపాయల జరిమానా విధింపు ఉంటుంది. అలాగే, బీఎన్ఎస్ చట్ట ప్రకారం ఐదేళ్ల వరకు జైలు శిక్ష తోపాటు జరిమానా పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.

# ఎవరిని వదలను..

మన సాక్షి గొంతుక డెస్క్

అధికారిక కార్యక్రమంలో భాగంగా ఒక తమ్ముడిగా మంత్రి సురేఖకు కండువా కప్పానని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బీఆర్ఎస్ నేతలను కంట్రోల్ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు.తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ తనపై తప్పుడు పోస్టులు పెట్టింది బీఆర్ఎస్ నేతలేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. అధికారిక కార్యక్రమంలో భాగంగా ఒక తమ్ముడిగా మంత్రి సురేఖకు కండువా కప్పానని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుగా ప్రచారం చేశారని రఘునందన్ మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తమ పార్టీ నేతలను కంట్రోల్ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెట్టి కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు. హైదరాబాద్ భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ రఘునందర్ రావు మాట్లాడారు.సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..”తల్లి, అక్క, చెల్లి మధ్య ఉండే సంబంధంపైనా బీఆర్ఎస్ సోషల్ మీడియా సంస్కారహీనంగా పోస్టులు పెట్టింది. ఒక తమ్ముడిగా మంత్రి సురేఖను అడిగి మరీ నూలు పోగు దండ వేశా. అలాంటి దండను



ప్రధాని మోదీ వచ్చినప్పుడూ వేశా. దీనిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసింది. అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా. దీనిపై పోస్టులు పెట్టిన వారిని ఒక లాయర్ కోర్టుకు ఈడుస్తా. పోస్టు పెట్టిన అకౌంట్ డీపీలో హరీశ్ రావు, కేసీఆర్ ఫొటో ఉంది. ఆ పార్టీ నేతలకు సోషల్ మీడియా మీద నియంత్రణ లేదా?. తప్పుడు ప్రచారం చేసిన వాళ్లు మీ వాళ్లు అయితే తీసుకొచ్చి పోలీసులకి అప్పగించండి. మీకు సంబంధం లేని, మీరు జీతం ఇవ్వని వ్యక్తులు అయితే ఫిర్యాదు చేయండి.మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా సురేఖ అక్క వస్తే చేనేత సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లాలని నూలు పోగు దండ అడిగి వేశా. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వచ్చి శాలువా కప్పారు. ఇంత సంస్కారహీనంగా, సభ్యత లేకుండా మాట్లాడతారని అనుకోలేదు.

## మల్యాల లో ఘనంగా కొత్త మావుల సంబరాలు

**మల్యాల గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుక**



**మన సాక్షి గొంతుక / మల్యాల ప్రతినిధి**

మల్యాల మండల కేంద్రంలో మంగళవారం గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్త మావుల సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా అక్టోబర్ 1 న కొత్త మావుల సందర్భంగా అన్ని గ్రామ దేవతలను, ఎల్లమ్మ, కాటమయ్య, మైసమ్మ దేవుతలను గౌడ కులం వారు ప్రత్యేకంగా పూజించి యాటలను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.గత ప్రభుత్వాల విధానం ప్రకారం నూతన మద్యం పాలసీ సంవత్సరం అక్టోబర్ 1న ప్రారంభమయ్యేది. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతిఏటా అక్టోబర్ 1న కొత్తమావుల సంబరాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు,కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డు

**డాక్టర్:ఆకుల రమేష్ కి ధన్యవాదాలు తెలిపిన అవార్డు గ్రహీత గుర్రం మల్లేష్**



**అక్టోబర్ 1 మన సాక్షి గొంతుక**

ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ కి హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంట లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్, లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ ని అందుకున్నారు,అవార్డు కు సంబంధించిన సర్టిఫికెట్ మరియు మెడల్ ని అందజేశారు,

ఈ సందర్భంగా గుర్రం మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ ఇంకో వైపు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ లో జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అండదండలతో జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం పనిచేస్తున్నాని అన్నారు,ఈ అవార్డ్ రావడంతో నాకు ఇంకా ఎక్కువ బాధ్యత పెరిగిందని నేను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి నాకు అవార్డును అందించిన డాక్టర్ ఆకుల రమేష్ కి ధన్యవాదములు తెలిపారు,అవార్డ్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు,

## బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**అక్టోబర్ 1 మన సాక్షి గొంతుక**

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ లోని చిన్న పిల్లలకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ బహుమతులు అందజేశారు,ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మాట్లాడుతూ బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులకి విద్యార్థులకు బతుకమ్మ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు, దేవతామూర్తుల వేషధారణలో ఉన్న పిల్లలందరిని సన్మానించి బహుమతులు అందజేశారు, బ్రిలియంట్ స్కూల్లో పిల్లలను స్వంత బిడ్డల్ల చూసుకుంటూ చదువు నేర్పుతున్న గురువులను అభినందించారు,పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న బ్రిలియంట్ స్కూల్ మన మండల కేంద్రంలో ఉండడం చాలా సంతోషం అని అన్నారు,బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ పావని కొటేశ్వరి మాట్లాడుతూ మా బ్రిలియంట్ స్కూల్ పిల్లలను ఎంతో ఆప్యాయంగా సన్మానించి బహుమతులు అందజేసిన డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

## కొండా సురేఖ పై అసభ్యకర పోస్టు చేసిన వారిని "కఠినంగా శిక్షించాలి"

**-టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్**



**వరంగల్, అక్టోబర్ 01 (మన సాక్షి గొంతుక):**

వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సమావేశం నిర్వహించిన అడుప మహేష్ మాట్లాడుతూ.. సభ్యత సంస్కారం మరిచి బీసీ మంత్రి కొండా సురేఖ పై అసభ్యకరమైన పోస్ట్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మహిళా నాయకులే లక్ష్యంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పనిచేస్తుందని దాన్ని తెర వెనుక నడిపిస్తున్నది కేటీఆర్, హరీష్ రావు అని అన్నారు. సీతక్క జిహెచ్ఎంసి మేయర్ పై (ట్రోల్) చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు కొండా సురేఖ పై అసభ్యకర పోస్టులు పెట్టడం దారుణం అన్నారు. కాంగ్రెస్ మహిళా నేతల్ని టార్గెట్ చేస్తూ.. అసభ్యకర పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మహిళల గౌరవాన్ని కాపాడేలా ప్రతిపక్ష నాయకులు వ్యవహరించాలని లేనియెడల రానున్న రోజుల్లో మహిళలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అడుప మహేష్ ఘాటుగా హెచ్చరించారు.

## హైడ్రా పేదల జోలికి రావద్దు "వస్తే ఎర్రజెండా అండగా ఉంటుంది"

**-వరంగల్ లో ఇండ్లను క్రమబద్ధీకరించాలని సదస్సు**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



వరంగల్, అక్టోబర్ 01 (మన సాక్షి గొంతుక):

హైడ్రా పేదల జోలికి పోవద్దని, హైడ్రా పేరుతో పేదలను భయాందోళనలకు గురిచేయడం తగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో గల అబ్బాస్ ఫంక్షన్ హాల్ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాష్ మియా అధ్యక్షత వహించగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలను ఆక్రమించిన పెద్దల కట్టడాలను కూల్చాలని, పేద, మధ్య తరగతి వర్గాలను ఇబ్బంది పెట్టరాదని అన్నారు. రాష్ట్రంలో చెరువులు, కుంటల వివరాలపై శ్వేత పత్రం ప్రకటించాలని, వాటిలో పరిరక్షించాల్సిన స్థలాలలో పేదల నివాసాలు ఉంటే వారికి ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పులు చేసి అన్నిరకాల అనుమతులు తీసుకుని ఇల్లు కట్టుకుంటే కూల్చడం సరికాదని, వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురవుతున్న భూములను పరిరక్షించి పేదల పరం చేసిన ఘనత సిపిఐ దని, తాము లక్షలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు. హైడ్రా పేరుతో అలాంటి పేదల జోలికి పోవద్దని, వరంగల్ నగరంతో సహా రాష్ట్రంలో ఎక్కడికి హైడ్రా వచ్చినా పేదలు అడ్డుకుంటారని హెచ్చరించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా గుడిసె వాసులకు పట్టాలు ఇస్తామని మాట ఇచ్చారని, హైడ్రా పేరుతో ఆందోళన చెందుతున్న పేదలకు ప్రభుత్వం మరోసారి ప్రకటన చేసి భరోసా ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ పేదలు ఇబ్బంది పడినా ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. అలాగే చెరువులు, కుంటలు ఆక్రమించిన వారిలో ఏ పార్టీ వాళ్ళు ఉన్నారో లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. పేదల విషయములో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని, గడిచిన పదేళ్లలో ఒక్క మంచి పనీ చేయని ఆ పార్టీల నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ఆ రెండు పార్టీలు మోసపూరిత పార్టీలని, వారి మాటలు పేదలు నమ్మవద్దని కోరారు. ఈ ఏడాదితో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, అనేక పార్టీలు ఆవిర్భవించి కాలగర్భంలో కలిసి పోయినా పేద ప్రజల అండతో సిపిఐ నిలబడిందని అన్నారు. సిపిఐ వందేళ్ల ఆవిర్భావం సందర్భంగా జాతీయ మహాసభలను ఖమ్మంలో నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు, ఆ సందర్భంగా 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని, వరంగల్ నుండి పదివేల మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## జిల్లా కోర్టులో స్వచ్ఛభారత్ నిర్వహించిన "జిల్లా ప్రధాన న్యాయమూర్తి"

**-తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించిన**

**-వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మలా గీతాంబ**




**వరంగల్, అక్టోబర్ 01 (మన సాక్షి గొంతుక):**

పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కోర్టు ఆవరణలో చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చివేయడం జరిగింది. కోర్టు సిబ్బంది ప్రతి ఒక్కరూ చెత్తను కోర్టు ఆవరణలో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ.. చురుకైన భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించడం, పారిశుద్ధ్యంపైన దృష్టిని కేంద్రీకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక అలవాటుగా మారాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కోర్టు ఆవరణలో, పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులను నివారించి, ప్రత్యామ్నాయంగా పేపర్ వస్తువులను గానీ, వేరే ఇతర వస్తువులను గానీ ఉపయోగించాలని సూచించారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో న్యాయమూర్తులు మనీషా శ్రావణ్ ఉన్నమ్, ఎం సాయికుమార్, చండీశ్వరీ దేవి, శశి మరియు వరంగల్ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ పరిపాల ఇస్తున్న రాష్ట్రాలలో రైతు రుణమాఫీ చేశారా

రాజేంద్ర నగర్ /మన సాక్షి గొంతుక



ఏ రాష్ట్రంలో బీజేపీ రైతు రుణాలు మాఫీ చేసిందా,కాంగ్రెస్ అమలు చేస్తున్న సబ్సిడీలను ఎక్కడ ఇచ్చింది?దొంగ దీక్షలను అన్నదాతలు నమ్మరు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా... బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని గడ్డం శేఖర్ యాదవ్ శంషాబాద్ మండల్ కాంగ్రెస్,పార్టీ,అధ్యక్షులు,ప్రశ్నించారుఏకకాలంలో రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ దేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు గడ్డం శేఖర్ యాదవ్,సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని శేఖర్ యాదవ్ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు,అన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసిన "బిజెపి శ్రేణులు"



వరంగల్, అక్టోబర్ 01 (మన సాక్షి గొంతుక):

జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా ఆదేశాల మేరకు "సేవా పక్షం" పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి, గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించాల్సిన వివిధ కార్యక్రమాలు లో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా, తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గలో స్వాతంత్ర సమరయోధుడు, జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులతో కలసి శుభ్రం చేసిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ అనంతరం మాట్లాడుతూ.. దేశం కోసం నిస్వార్థంగా తమ జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బీజేపీ సీనియర్ నాయకుడు సముద్రల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు పైర్ధ ఆనంద్ ఎరుకుల రఘునరెడ్డి, కనుకుంట్ల రంజిత్, దీందయాల్, జిల్లా కార్యదర్శిలు గోకె వెంకటేష్, తడుక అశోక్, డివిజన్ అధ్యక్షుడు పైర్ధ సజన్, కోమాకుల నాగరాజు, సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...



**మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండగ బతుకమ్మ పండగ అని. శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు... మంగళవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు... విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అమర్చి, సంప్రదాయ దుస్తులు తో బతుకమ్మ ఆడారు.. మరికొందరు దాండియా పాటలతో కోలాటం ఆడుతూ సందడి చేశారు. దీనితో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది... అనంతరం బతుకమ్మల ను నిమజ్జనం చేశారు.... ఉపాధ్యాయులు రవి కృష్ణ వసుంధర. ఇందిరా. అనురాధ. సునీత.. ప్రియాంక.. ప్రవంతి నిర్మల. సుజాత. వనజ. శ్వేత. రేణుక. విజయ. పల్లవి మంజుల. వసంత. దుర్గేశ్వరి....శ్వేత... తదితరులు పాల్గొన్నారు..

## నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి

# "గుడిల జోలికి వస్తే ఊరుకునేది లేదు"

**-వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్**




వరంగల్, అక్టోబర్ 01 (మన సాక్షి గొంతుక):

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఉనికి కోసమే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడని, పోలీస్ ఆఫీసర్ గా చేసిన, ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలు కానీ సమాజం గుర్తించకపోవడంతోనే, ఐడెంటి క్రైసిస్ లో భాగంగా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని గంట రవికుమార్ ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లో కొంతమంది రాజకీయ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చర్చల్లోకి వచ్చి టీవీలలో పేపర్లో కనిపించడం ఒక సాంప్రదాయంగా మార్చుకున్నారు. వీళ్ళందరూ.. హిందూ సమాజం పైన హిందూ దేవి దేవతల పైన హిందూ దేవాలయాల పైన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. గుడి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు చర్చి మసీదు మదర్సా ల గురించి మాట్లాడే దమ్ముందా..? భారతదేశ ప్రాచీన ఆత్మ దేవాలయం. భారతదేశంలో జ్ఞానబోధ ప్రారంభమైంది గుడి నుండి బడులు లేని కాలంలో కూడా భారతదేశంలో విద్యను గుడి కేంద్రంగానే నేర్పించేవారు. గురుకుల విధానం ప్రారంభమైంది గుడి నుండి దేవాలయమైన దేవుడైన ఈ దేశ ప్రజలకు ఓ నమ్మకం. ఆ నమ్మకాన్ని తప్పుపట్టడం అవివేకం. ఒక శాసన సభ్యుడిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి కేఆర్ నాగరాజు ఇలా ఒక మతంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, ప్రతీ హాస్పిటల్ ముందు ఒక గుడి ఉంటుంది. అంతరిక్షంలో జరిగే పరిశోధనలకు నిలయమైన ఇస్రో శాస్త్రవేత్తలు సైతం రాకెట్ ప్రయోగానికి ఉపగ్రహ ప్రయోగానికి ముందు దేవుడి ముందు పూజలు చేస్తారు. అంబేద్కర్ సైతం బుద్ధ ఆలయంలోనే తన జ్ఞానాన్ని ఇతరులకు పంచాడు. భారతదేశంలో శాస్త్ర వైజ్ఞానిక పరిశోధనలు అన్నీ గుడి కేంద్రంగానే ప్రారంభమయ్యాయి. ఈ కనీస పరిజ్ఞానం లేకుండానే చట్టసభల్లోకి వెళ్లడం దురదృష్టకరం. హిందూ దేవి, దేవతల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. దళిత వాదం ముసుగులో హిందుత్వంపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం హిందూ దళిత సంఘాలు కూడా నీ వైఖరిని దుయ్యబడుతున్నారు. ఎస్సీ వర్గీకరణను కూడా తప్పు పట్టిన ఘనుడు ఈ ఎమ్మెల్యే నాగరాజు. దళితుల్లో నిన్న వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల వారిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలని, ఎస్సీ లలోని ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

సుప్రీంకోర్టు తీర్పును సైతం వ్యతిరేకించడం ఎమ్మెల్యే నాగరాజు మానసిక స్థితిని తెలియజేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును సైతం గౌరవించాలని ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి ప్రజాప్రతినిధి కావడం దురదృష్టకరమని బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రపరిమాణలు ఉంటాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హెచ్చరించారు.

# శ్రీ అరబిందో డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**అలరించిన విద్యార్థినుల సాంస్కృతిక నృత్యాలు**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లా కేంద్రంలోని శ్రీ అరబిందో డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ పార్టీతో పాటు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఫ్రెషర్స్ పార్టీలో విద్యార్థినిల ఆట పాటలు,అనేక నృత్యాలు అందరినీ అలరించడం జరిగింది.ఈ కార్యక్రమం తదనంతరం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొండేటి రాజీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆట పాటలతో పాటు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల నరసింహులు,బైరగొని రాజేష్,బొట్ల మహేందర్,అల్లం స్వామి,రావుల ఉపేందర్,గుగులోతు మహేందర్,బిట్ల శ్రీనివాస్,భార్గవి,అనూష,సుహాసిని,చింత ప్రసాద్,యాసారపు పరుషరాములు మిగత అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్? లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.వేడుకలను వరంగల్? జోన్? డీజీఎం రిజ్వానా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్? పర్వానా మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,పూలను కొలుస్తూ మహిళలు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అభివర్ణించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు,ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు.కార్యక్రమంలో డీన్?విక్రమ్,ఏఓ నర్సింహచారి,ఈ చాంప్స్?వీపీ సుష్మ,ఈ కిడ్స్?వీపీ శ్రీలేఖ,ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ

**తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సూర ప్రవంతి**

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:**



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర ప్రవంతి ని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ప్రవంతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సమాజం మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్,రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత,మహేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,నమిండ్ల హరీష్,అక్కెల్లి పవన్ కళ్యాణ్,అక్కెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతులు గా ఉండాలంటే తరచుగా రక్తదానం చెయ్యాలి

**వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.గోపాల్ రావు**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచుగా రక్త దానం చేయడం అలవాటు చేసుకోవాలని జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు అన్నారు.అక్టోబర్ 1న స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రిలో గల రక్త నిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జనగామ రక్తనిధి కేంద్రాన్ని బలోపేతం చేయాలని,అందుకు స్థానికంగా ఉండే స్వచ్ఛంద సంస్థలు యువకులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.అనంతరం రక్తదానం చేసిన దాతలను ఆయన అభినందించారు.రక్తదానం చేయడం వల్ల శరీరంలో శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటామని,యువకులలో ఉన్న అపోహలు తొలగించుకోవాలని ఆయన సూచించారు.రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు కృష్ణ జీవన్ బజాజ్,జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ కమిటీ జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ రోడ్రిక్స్ తొలుత రక్త దానం చేసి మొదలైన శిబిరంలో వివిధ సంస్థల నుండి దాతలు పాల్గొని 31 యూనిట్ల రక్తదానం చేసినట్లు రక్త నిధి అధికారి డా.పి.కరుణాకర్ రాజు తెలిపారు.రెడ్ క్రాస్,లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు,ఐ.ఎం.ఏ., పాస్టర్స్ పాల్గొన్న ఈ శిబరంలో ఇంకా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్,ఆర్.ఎం.ఓ. లక్ష్మీనారాయణ,నర్సింగ్ సూపరిండెంట్ సంగీత,పలు మార్లు రక్తదానం చేసిన పట్టణ ప్రముఖులు మల్లిగారి రాజు తదితరులు రక్తదానం చేశారు.రెడ్ క్రాస్ జనగామ సొసైటీ చైర్మన్ డా.డి.లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా రెడ్ క్రాస్ పక్షాన ఒకరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తారని యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు.అలాగే సేవాణిలాషగల ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యులు గా చేరాలని ఆహ్వానం పలికారు.ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు,లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు వై.సంజీవరెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు జి.ప్రమోద్ కుమార్ గుప్త,పాస్టర్స్ సామ్యూల్ కరుణాకర్,రవి కుమార్, రెవరెండ్ సీహెచ్ ప్రభాకర్,వైద్య ప్రముఖులు డా.ప్రభాకర్,డా.ఎల్.అశోక్ కుమార్,డా.మోర్తాల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీసీ నాయకులు

## మంత్రి సురేఖకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలె బీసీ రాజ్యాధికార సమితి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/సిరిసిల్ల:

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి,బీసీ మహిళ అయిన కొండా సురేఖపై బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం ట్రోలింగ్ ను తప్పుపడుతూ.. సిరిసిల్లలో బీసీ రాజ్యాధికార సమితి ఆందోళన చేపట్టింది.సిరిసిల్ల పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ముందు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి.. నిరసన తెలిపారు.కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.బీసీ మహిళ అయిన ఆడబిడ్డ పట్ల అనుచితంగా అమర్యాదగా ట్రోల్ చేయడాన్ని దాసు సురేష్ తీవ్రంగా ఖండించారు."బీసీ మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే ఇకపై సహించబోం.. నీకు రాజకీయ భిక్షపెట్టిన పద్మశాలి ఆడబిడ్డని అవమానిస్తావా..?" అని ప్రశ్నించారు.కేటీఆర్ ను రాజకీయంగా బొందపెట్టే రోజులు ఎంతో దూరంలో లేవని చాలెంజ్ చేశారు.బీసీ మహిళ అయిన సురేఖపై ట్రోలింగ్ చేయడం అంటే .... యావత్ మహిళలను అవమానించినట్లేనని దాసు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి కొండా సురేఖను బీఆర్ఎస్ సోషల్ మీడియా అవమానిండాన్ని... బీసీ మహిళలతో పాటు,చేనేత మహిళా కార్మికుల ఓట్లతో గెలిచిన కేటీఆర్ తీవ్రంగా ఖండించాలని కోరారు.ఇప్పటికైనా కేటీఆర్.. కొండా సురేఖకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని,లేదంటే రాష్ట్రవ్యాప్తంగా చేనేత మహిళా కార్మికులతో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బీసీ రాజ్యాధికార సమితి సిరిసిల్ల ఇంచార్జ్,ఉమ్మడి కరీంనగర్ ప్రధాన కార్యదర్శి

గోనె ఎల్లప్ప నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు వెలుముల స్వరూప,కాముని వనిత,సామల రోజా,అన్నల్దాస్ భాను,నల్ల శ్రావణ్ కుమార్,పోకల సాయికుమార్ , మంగ ప్రశాంత్,కొక్కుల రాజు,బచ్చు ప్రసాద్ ,చౌదారపు రాజు,వంగరి దత్తు,గాజుల సాగర్,రెబ్బ శ్రీనివాస్ ఇంకా ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/చేర్యాల రూరల్:



కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామానికి చెందిన 7 వ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ జిల్లా కురుమ సంఘం పిలుపు మేరకు కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ కురుమ,జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు ల ఆధ్వర్యంలో కురుమ బాలిక పైన జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల నియోజకవర్గ కురుమ సంఘం తో కలిసి చేర్యాలలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత అమ్మాయి కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని,నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరారు.రాష్ట్ర కురుమ సంఘం నాయకులు అందె బీరన్న,నియోజకవర్గ కురుమ సంఘం నాయకులు ఓరుగంటి శంకర్,అందె అశోక్,జంగిలి యాదగిరి,మీస సత్యనారాయణ, టౌన్ నాయకులు కమల్ల అనిల్, ఒగ్గు మల్లేష్,ఒగ్గు రాజు,ఎంద్రు వైకుంఠం,ఎంటే శ్రీనివాస్,బండారి అంజయ్య,మేక యాదగిరి,సూర సంపత్,జోగు సోమయ్, కేవైసీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గౌడరాజు కుమార్,దయ్యాల యాదగిరి,ఎగుర్ల మల్లేశం,నంగి చంద్రమౌళి,సత్యనారాయణ,చిగుళ్ల బీరయ్య,మండల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మృతి చెందిన మహిళా కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

## మల్యాల ఎస్. ఐ నరేష్ కుమార్ బాండు అందజేత



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

గతంలో మల్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన మహిళ కానిస్టేబుల్ 901 తంగళ్ళపల్లి వేదశ్రీ మల్యాల లో రోడ్డు ప్రమాదం లో చనిపోగా మల్యాల, కొడిమ్యాల,పెగడపల్లి పోలీస్ స్టేషన్ ల సిబ్బంది మరియు జగిత్యాల జిల్లా మహిళా కానిస్టేబుళ్ళు మరియు వేదశ్రీ బ్యాచ్ మేట్ మహిళా కానిస్టేబుళ్లు అందరూ కలిసి %=o%.2,34,000/- (రెండు లక్షల ముప్పది నాలుగు వేల రూపాయలు) జమచేసి వేదశ్రీ కుమారుడైన అకుల్ విద్యా రామన్ పేరున రూపాయలు జమచేసి పోస్ట్ ఆఫీస్ లో పిక్సిడ్ డిపాజిట్ చేసి బాండును వేదశ్రీ తల్లి అయిన తంగళ్ళపల్లి సుశీల తండ్రి మురళిలను సంరక్షకులుగా పెట్టి స్టేషన్ లో మల్యాల ఎస్. ఐ నరేష్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ రుద్ర కృష్ణకుమార్ హెడ్ కానిస్టేబుల్ లు మల్లారెడ్డి, అహ్మద్ పాషా, భాస్కర్ లు,రైటర్ నరేష్, మహిళా కానిస్టేబుళ్ళు జ్యోతి, లత, వనిత, సంఘవి లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణకు టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు,

## నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకలెక్టర్,

## రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు,

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణకు టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు



మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి



ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణకు టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు,నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకలెక్టర్,రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి కలెక్టర్,వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి,ఖరీఫ్ జిల్లా వ్యాప్తంగా 387 కొనుగోలు కేంద్రాలు,ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి,క్వింటాలకు గ్రేడ్ ఏ రకానికి రూ.2320,క్వింటాలకు సాధారణ రకానికి రూ.2300,కొనుగోలు కేంద్రాల సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు,9281103685,జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఖరీఫ్ సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా జిల్లాలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు , వివో లు, టీఎస్ సీఎస్ చైర్మన్లు, సి ఈ ఓ లు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల అనుసరిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 387 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఐకెపి ద్వారా (101 ) కొనుగోలు కేంద్రాలు, ప్యాక్స్ ద్వారా (267) , డిఎం సివిల్ సప్లై (07) %ఫీూా%-(12) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో సన్న రకం 44,534 హెక్టార్లలో సాగు చేసినట్లు,57,432 హెక్టార్లలో దొడ్డు రకం సాగు చేసినట్లు చెప్పారు.జిల్లాలో 04 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు వచ్చే అవకాశంఉందని చెప్పారు.అక్టోబర్ మూడో వారం నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు.01లక్ష గన్ని బ్యాగ్స్ అవసరం ఉంటాయని వివరించారు.109 రైస్ మిల్లులకు గాను 66 మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టడం జరిగిందని,జిల్లాలో 43 మిల్లులకు మాత్రమే 01 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు వస్తుందని అంచనా వేశామన్నారు. ఇతర జిల్లాలకు 02 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరుగుతుందన్నారు.రవాణా సంబంధించిన విషయంలో సరిపడ వాహనాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు.రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, అన్నారు.ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు.నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 సాదారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డి ఎం సివిల్ సప్లై హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డిసిఓ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/మేడ్చల్/కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నాగేందర్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి.తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయినటువంటి బతుకమ్మ వేడుకలో అధ్యాపకులు,విద్యార్థినిలు పాల్గొని తీరొక్క రంగు పూలతో(9 రకాల పూలు)బతుకమ్మ పేర్చి,పూజించి ఆట పాటలతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉపేందర్,పరశురాం, ఉపేందర్,సునీత, భవానీ,రజిత,విజయ లలిత,మానస,అనీలా,

అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.